# 22 మంది విద్యార్థినులకు అస్వస్థత

**హరిపురం-నవభూమి:**మందస వీజీపురంలోని కస్తూర్బా బాలికల విద్యాలయం(కేజీబీవీ) విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. బుధవారం రాత్రి భోజనం చేసిన అనంతరం అర్ధరాత్రి సమయంలో కడుపునొప్పి, వికారంతో బాధపడ్డారు. వెంటనే సిబ్బంది స్పందించి వీజీపురం సచివాలయ ఏఎన్ఎంను తెప్పించి వైద్యసేవలు అందించారు. గురువారం ఉదయానికి మరికొంతమంది అస్వస్థతకు గురయ్యారు. దీంతో మందస పీహెచ్సీ వైద్యులు మద్దిల సంపతిరావు పాఠశాలను సందర్శించి 22 మందికి వైద్యం అందించారు. వారిలో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న 14 మందిని హరిపురం సీహెచ్సీకి తరలించారు. డి.శైలజ, వి.మౌనిక, ఎన్.ధార్మిత, పి.శంకుంతల, బి.జ్ఞానేశ్వరి, ఎస్.నవ్య, జి.జాహ్నవి, ఆర్.ఉజాల, డి.భవ్యశ్రీ, డి.లాస్య, కె.గోపిక తదితరులు సీహెచ్సీలో చికిత్స పొందుతున్నారు. ఆస్పత్రికి డిప్యూటీ డీఎంహెచ్వో మారికలీజాన్ తన సిబ్బందితో సందర్శించి.. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. విద్యార్థినులంతా క్షేమంగానే ఉన్నారని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూపరింటెండెంట్ యు.స్వరాజ్యలక్ష్మి తెలిపారు. అలాగే ఎంఈవో లక్ష్మణరావు, తహసీల్దార్ హైమావతి, ఎస్ఐ కె.కృష్ణప్రసాద్ పాఠశాలను సందర్శించారు. పాఠశాల ప్రత్యేకాధికారి ఆర్.వాసంతితో ఘటన వివరాలు తెలుసుకున్నారు. కాగా



రాత్రివేళ బియ్యం సరిగా ఉడకకపోవడంతో విద్యార్థినులకు ఈ సమస్య వచ్చిందని అధికారులు అంచనా వేస్తున్నారు. పాఠశాలలో పర్యవేక్షణ లేక ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయని విద్యార్థినుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మెనూ సక్రమంగా అమలు చేయాలని కోరుతున్నారు.

## రేపటి నుండి కొవ్వలిలో గోవాడ అంకమ్మ తల్లి జాతర మహోత్సవం

### అంకమ్మ తల్లి ఆలయం వద్ద రెండవ తేదీన భారీ అన్నదానం



**దెందులూరు మార్చి 28 నవభూమి** :దెందులూరు మండలంలోని కొవ్వలి గ్రామాన్ని చల్లగా కాపాడే గ్రామ దేవత గోవాడ అంకమ్మ తల్లి జాతర మహోత్సవం ఈ నెల 30వ తేదీ నుండి అంగరంగ వైభవంగా అంకమ్మ తల్లి జాతర జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ గోవాడ నాగరాజు తెలిపారు. ఆదివారం ఉత్సవ సందర్భంగా వందలాది మంది భక్తుల ఆధ్వర్యంలో గోవాడ అంకమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి ఉగాది జాతర కార్యక్రమాన్ని చేయడం జరుగుతుందని అన్నారు. కొవ్వలి గ్రామం తో పాటు శివారు గ్రామాల ప్రజలందరూ పాడిపంటలతో సుఖసంతోషాలతో ఆరోగ్యంగా చల్లగా చూడాలని అంకమ్మ తల్లిని కోరుకుంటామని రెండో తేదీన వేలాదిమందికి గోవాడ అంకమ్మ తల్లి ఆలయ ఆవరణలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని కొవ్వలి గోవాడ అంకమ్మ తల్లి జాతర ఉత్సవ కమిటీ సెక్రటరీ గోవాడ శ్రీను. వైస్ ప్రెసిడెంట్ శీలం అప్పారావు. క్యాషియర్ గుల్లపూడి రమేష్. సభ్యులు గుళ్లపూడి శ్రీను. గోవాడ దుర్గారావు గోవాడ సాంబ. కొల్లూరు సాయి. గుళ్లపూడి వెంకటేశ్వరరావు . దుర్గాప్రసాద్. నాగాంజనేయులు అంకమ్మ తల్లి కమిటీ సభ్యులు తెలిపారు.

## దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా గారపాటి సీత నియామకం

### దెందులూరు ఏఎంసీ చైర్మన్‌గా గారపాటి సీత



**దెందులూరు మార్చి 28 నవభూమి** :దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పెదపాడు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు. పెదపాడు మాజీ జడ్పిటిసి సభ్యురాలు. వేంపాడు పంచాయతీ కొక్కిరిపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గారపాటి శ్రీను కుమార్( బాబు) సతీమణి. గారపాటి సీత ను దెందులూరు ఏఎంసీ చైర్మన్ గా ప్రభుత్వం నియమించారు . ఈ సందర్భంగా దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎంపికైన గారపాటి సీత మాట్లాడుతూ దెందులూరు శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఫైర్ బ్రాండ్ చింతమనేని ప్రభాకర్ కు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు. ఏలూరు ఎంపీ మహేష్ కుమార్ యాదవ్ కు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని అన్నారు.ముఖ్యంగా దెందులూరు నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులకు కార్యకర్తలకు ప్రజలందరికీ నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా రైతులు అభివృద్ధి సంక్షేమానికి దెందులూరు శాసనసభ్యులు ఆదేశాలతో పనిచేస్తానని గారపాటి సీత ప్రకటించారు. తనపై నమ్మకంతో దెందులూరు నియోజకవర్గం లోని ముఖ్య నాయకులు అందరూ తనకు సహకారం అందించారని వారికి ఎప్పుడూ తోడుగా నీడగా తెలుగుదేశం పార్టీ అభివృద్ధి సంక్షేమమే ఎజెండాగా దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అడుగుజాడల్లో నడుస్తానని నూతన చైర్మన్ గారపాటి సీత అన్నారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి జనసేన భాజపా కూటమి నాయకులు గారపాటి సీతకు శుభాకాంక్షలు తెలిపారు.

## భూ రీసర్వే సమస్యలు తప్పకుండా పరిష్కరిస్తాం

### మండల తాహసిల్దార్ గీతా ప్రియదర్శని వెల్లడి



**పెద్దకడబూరు మార్చి 28 (నవభూమి)** :పెద్దకడబూరు మండలం నౌలేకల్లు గ్రామంలో తహశీల్దార్ గీతా ప్రియదర్శిని ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం రీ సర్వే భూముల సమస్యల పరిష్కార కార్యక్రమం నిర్వహించారు. దొడ్డనగిరి, బల్లేకల్, ముచ్చుగిరి, ఎద్దతుంబలం,చిన్నతుంబలం,నౌలేకల్ గ్రామాల రైతులు తమ భూమి సమస్యలు పరిష్కరించుకోవడానికి డాక్యుమెంట్లతో హాజరయ్యారు.ఆమె మాట్లాడుతూ.రీసర్వే సమస్యలను చట్టం ప్రకారంగా పరిష్కరిస్తామన్నారు. రైతులు ఎవరు కూడా దిగులు చెందాల్సిన అవసరం లేదని ఆయా గ్రామాల రైతులకు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ అలాగే ఆర్ఐ వీఆర్వోలు ఆయా గ్రామాల రైతులు సర్వేయర్లు ఆయా గ్రామాల తలార్లు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ దృష్టికి మాడుగుల బస్ స్టేషన్ రోడ్డు సమస్య



**మాడుగుల మార్చి 28 నవ భూమి** :మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక బస్ స్టేషన్ పునః ప్రారంభానికి రోడ్డు సమస్యను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్ళినట్లు మాడుగుల యువత శుక్రవారం తెలిపారు.బస్ స్టేషన్ పునః ప్రారంభానికి కావాల్సిన 40 అడుగుల గ్రావెల్ రోడ్డు కు సర్వే చేసి , రోడ్డుకు కావాల్సిన నిధులు విడుదల చేయించి , గ్రావెల్ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని జనసేన నియోజక వర్గం ఇన్చార్జి రాయపురెడ్డి కృష్ణ ద్వారా అర్జి పెట్టినట్లు వారు చెప్పారు.మాడుగుల ప్రజలు దీర్ఘకాలిక ఎదుర్కొంటున్న రవాణా సమస్యకు పరిష్కారంచూపాలని కోరినట్లు వారు తెలిపారు.

# స్థానిక సంస్థల్లో వైసీపీకి తిరుగులేని మెజార్టీ

◆ ఉప ఎన్నికల్లో విజయం కోసం అధికార పార్టీ దౌర్జన్యాలు ◆ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సత్తాచాటుతాం

◆ విశ్వసనీయత చూపిన అందరికీ ధన్యవాదాలు ◆ సత్యసాయి జిల్లా కలెక్టర్, ఎస్పీ వైఫల్యం వల్లే రామగిరి, గాండ్లపెంట ఎన్నికల వాయిదా



**అనంతపురం, మార్చి 28 : నవభూమి** :రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక సంస్థల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని మెజార్టీ ఉందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. అయినా అధికార పార్టీ నేతలు దాడులు, దౌర్జన్యాలు చేసి ఉప ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూశారని మండిపడ్డారు. రామగిరి ఎంపీపీ ఉప ఎన్నిక నేపథ్యంలో అనంతపురంలో జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మను శుక్రవారం పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడంతో వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆమెను పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ చంద్రబాబు పరిపాలన సాగుతోందని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక సంస్థల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి బలం ఉన్నా బెదిరింపులు, అక్రమ కేసులు, ప్రలోభాలకు గురి చేస్తూ కూటమి ప్రభుత్వం అరాచకాలు సృష్టిస్తోందన్నారు. సంఖ్యా బలం లేకున్నా గెలవడానికి అడ్డదారులు తొక్కుతోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 చోట్ల ఉప ఎన్నికలు జరిగితే అడుగడుగునా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని, అయినా వైసీపీ ఎంపీటీసీలు భయపడలేదన్నారు. 39 స్థానాల్లో ఏకగ్రీవంగా విజయం సాధించారని, సుమారు 11, 12 చోట్ల అధికారాన్ని అడ్డుపెట్టుకుని కూటమి నేతలు గెలిచారన్నారు. అధికార పార్టీ నేతలు ఎన్ని ప్రలోభాలకు గురి చేసినా, అధికార దర్పం ప్రదర్శించినా ఎక్కడా వెనక్కి తగ్గకుండా విశ్వసనీయత చూపిన ఎంపీటీసీలు అందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. శ్రీసత్యసాయి జిల్లాలోని రామగిరి, గాండ్లపెంటలో అక్కడి ఎమ్మెల్యేలు పరిటాల సునీత, కందికుంట వెంకటప్రసాద్‌లు ఎన్నికలు జరగకుండా చేయడం దురదృష్టకరమన్నారు. ప్రజాప్రతినిధులు దౌర్జన్యాలపై కాకుండా జిల్లా అభివృద్ధి, సూపర్ సిక్స్ హామీల అమలుపై శ్రద్ధ పెట్టాలని హితవు పలికారు. పరిటాల కుటుంబం ఎప్పుడు అధికారంలో ఉన్నా పోలీసులను అడ్డుపెట్టుకుని గెలవాలని ప్రయత్నిస్తారని అన్నారు. అనంతపురం జిల్లాలో ఇక్కడి కలెక్టర్, ఎస్పీలు గట్టిగా నిలబడడంతో ఉప ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని గుర్తు చేశారు. శ్రీసత్యసాయి జిల్లాలో కలెక్టర్, ఎస్పీలు ఎందుకు ఉదాసీనంగా వ్యవహరించారని ప్రశ్నించారు. పెనుకొండలో రాప్తాడు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు బాధాకరమన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సత్తా చాటుతామని స్పష్టం చేశారు.

### ఎన్టీఆర్ భరోసా పథకం కింద

# పెన్షన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

◆ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, మార్చి 28 నవభూమి** :ఎన్టీఆర్ భరోసా పథకం కింద ఏప్రిల్ 1వ తేదీన పెన్షన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఎన్టీఆర్ భరోసా పథకం కింద 1వ తేదీన పెన్షన్ల పంపిణీకి సంబంధించిన సన్నద్ధతపై డిఆర్డీఏ, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, బ్యాంకు నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద మొత్తం పెన్షన్లు 2,79,165 ఉండగా, పెన్షన్ల మొత్తం 123.76 కోట్ల రూపాయలు పంపిణీ చేయాల్సి ఉందని, ఇందుకు సంబంధించి అన్ని విధాల సన్నద్ధం కావాలన్నారు. ఏప్రిల్ 1వ తేదీన ఉదయం 7 గంటలకి పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలని, ముందుగా వెళ్ళరాదన్నారు. లబ్దిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీలో ఎలాంటి అవినీతికి తావివ్వరాదన్నారు. లబ్ధిదారులను మంచి మాటలతో పలకరించాలని, వృత్తిపరమైన ప్రవర్తన ముఖ్యమైనదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పెన్షన్ల పంపిణీకి సంబంధించి పేదల సేవలో ప్రభుత్వం అని చెప్పడం జరిగిందని, ఎలాంటి హడావుడి లేకుండా పెన్షన్లను పంపిణీ చేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి శనివారంలోగా బ్యాంకుల నుంచి డబ్బులు డ్రా చేసుకొని పెట్టుకోవాలని, ఈ విషయమై ఆయా మండలాల ఎంపీడీవోలు బ్యాంక్ మేనేజర్లతో మాట్లాడాలన్నారు. పెన్షన్ల పంపిణీ కోసం కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీకి సంబంధించి ఐవిఆర్ఎస్ కాల్స్ ఫీడ్ బ్యాక్ ప్రతివారం రావడం జరుగుతుందని, అందులో నెగటివ్ ఫీడ్ బ్యాక్ కు సంబంధించి సంబంధిత లబ్ధిదారులతో మాట్లాడి ఏం జరిగిందనేది అనలైజ్ చేసి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పి4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్) సర్వే కార్యక్రమాన్ని ఈనెల 30వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి విజయవాడలో ప్రారంభించడం జరుగుతుందని, ఇందుకు సంబంధించి అవగాహన కల్పించాలన్నారు. జిల్లా నుంచి బస్సు ఏర్పాటు చేసి స్వయం సహాయక సంఘాల మహిళలు, విద్యార్థులు, రైతులు, లేబర్స్ ను గుర్తించి అక్కడికి పంపించే ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమం కోసం లైజన్ అధికారులను నియమించాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, ఎల్డిఎం నర్సింగరావు, సిపిఓ అశోక్ కుమార్, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం సుమంత్ ఆర్.ఆదోని, లేబర్ డీసీ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

### చిన్న వయస్సులో క్యాన్సర్ వ్యాధితో

# రాజశేఖర్ మృతి అత్యంత బాధాకరం

◆ అన్ని విధాలుగా ఆ కుటుంబాన్ని ఆదుకుంటాం ◆ పరామర్శించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



**అనంతపురం మార్చి 28 నవభూమి** :చిన్న వయసులో క్యాన్సర్ వ్యాధి తో టీడీపీ కార్యకర్త రాజశేఖర్ మృతి చెందడం అత్యంత బాధాకరమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తచెరువు మండలం మరవకుంటపల్లిలో క్యాన్సర్ వ్యాధితో మృతి చెందిన రాజశేఖర్ (27)మరణ వార్త తెలుసుకున్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హుటా హుటిన శుక్రవారం ఆ గ్రామానికి విచ్చేసి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. శోకసంద్రం లో ఉన్న మృతుని భార్య స్రవంతి ,తల్లి రమణమ్మ సోదరుడు ముత్యాలు ,ఆ కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఓదార్చారు. మృతునికి 5 నెల చిన్నారి ఉండడంతో అక్కడున్న ప్రతి ఒక్కరికీ కంట తడి పెట్టించింది. ఇంత చిన్న వయస్సులో క్యాన్సర్ వ్యాధితో రాజశేఖర్ మృతి చెందడం అత్యంత బాధాకరమని ,ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రాజశేఖర్ టీడీపీకి ఎనలేని సేవ చేశారని ,ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మృతుడు రాజశేఖర్ భార్య స్రవంతి కి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వెంట టిడిపి సీనియర్ నాయకులు శ్రీనివాసులు కొత్తచెరువు పట్టణ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు ,మీర్జాపురం గోపాల్ రెడ్డి మరవకుంటపల్లి మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి ,సింగల్ విండో మాజీ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి,నాయుడు , టిడిపి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.కొత్తచెరువు మండల కేంద్రంలోని టిడిపి మహిళా కార్యకర్త ఇటీవల అనారోగ్యానికి గురై వైద్య చికిత్సలు చేసుకొని విశ్రాంతి తీసుకుంటున్న భాగ్యలక్ష్మీని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురై ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద శాంతి తీసుకుంటున్న భాగ్యలక్ష్మి శుక్రవారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించి ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకుని ఆరోగ్యకరంగా జీవితం గడపాలని మాజీ మంత్రి ఆకాంక్షించారు. మాజీ మంత్రి తో పాటు టీడీపీ సీనియర్ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు, పట్టణ టిడిపి కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, నాయుడు , అమ్మినేని లోకేష్ పాల్గొన్నారు.

# పారిశుధ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి




**దెందులూరు మార్చి 28 నవభూమి** :దోమల వృద్ధిని అరికట్టాలంటే ప్రతి ఒక్కరు ఫ్రైడే డ్రైడే ఆచరించాలని అప్పుడే దోమల ద్వారా వచ్చే అంటువ్యాధుల నుండి మనం కొంతవరకు తప్పించుకోవచ్చు అని జిల్లా మలేరియా అధికారి పిఎస్ఎస్ ప్రసాద్ సూచించారు స్థానిక ఏలూరు పట్టణ ఆరోగ్య కేంద్రం తాంగేళ్లమూడి, సచివాలయం పరిధిలో కబాడీ గూడెం లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని పరిశీలిస్తూ అక్కడ ప్రజలతో మాట్లాడుతూ అపరిశుభ్ర పరిసరాల వలన దోమలు ఎక్కువగా వృద్ధి చెంది తద్వారా ప్రాణాంతక వ్యాధులైన డెంగ్యూ,మలేరియా,చికెన్ గునియా మొదలగు వ్యాధులు సంభవించే అవకాశం ఉందని దోమకాటు కంటికి కనిపించదని కానీ దాని ద్వారా ముప్పు చాలా ఉందని కాబట్టి ప్రజలు దోమల నిర్మూలనలో భాగస్వామి కావాలని అప్పుడే దోమల ద్వారా వచ్చే వ్యాధులు అరికట్టుకోవచ్చని సూచించారు, నీల తొట్లు వారానికి ఒకసారి శుభ్రపరచుకొని మూతలు పెట్టుకోవాలని నీటి నిల్వ ప్రాంతాలలో వాడేసి ఇంజన్ ఆయిల్ చలాలని సాయంత్రం సమయంలో కిటికీలు వేసుకోవాలని దోమతెరలు వాడాలని వేపాకు పొగ వేసుకోవాలని సూచించారు,ప్రజలు మురికి కాలువలో చెత్త వేయరాదని మనకి ఎక్కువగా హాని చేసే దోమలు మంచినీటి నిల్వ ప్రాంతాలు పెరుగుతాయి కాబట్టి వారానికి ఒకసారి కడిగి ఆరబెట్టి మూతలు పెట్టుకోవాలని సూచించారు అనంతరం అంగన్వాడి కేంద్రం సందర్శించి పిల్లలకు హ్యాండ్ వాష్ టెక్నిక్ చేసి చూపించారు ఈ కార్యక్రమంలో %ఖూ౦జ% తాంగేళ్లమూడి వైద్యాధికారి డాక్టర్ మల్లిఖార్జున్,అసిస్టెంట్ మలేరియా అధికారి జే.గోవిందరావు ఆరోగ్య కార్యకర్తలు, రహమునిస్సా బేగం హెల్త్ అసిస్టెంట్ మేక శ్రీనివాసరావు ఆశా కార్యకర్తలు ఉమా శానిటేషన్ సెక్రటరీ కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## సిఎస్ఐ చర్చిలో పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ మృతికి సంతాపం

### పాస్టర్ యు ముత్తు మనోహర్ బాబు

### విశ్వాసులు కన్నీటి ప్రార్థన



**పెద్దకడబూరు మార్చ్ 28 (నవభూమి)** :పెద్దకడబూరు మండల కేంద్రంలో స్థానిక సిఎస్ఐ చర్చిలో శుక్రవారం ఉపవాస ప్రార్థనలో పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ మృతికి సంఘ కాపరి సంఘ పెద్దలు సంఘంలో ఉన్నటువంటి విశ్వాసులు మృతికి సంతాపం తెలిపారు.అనంతరం సంఘం అంత కలిసి కన్నీటి ప్రార్థనలు చేశారు చనిపోయిన పాస్టర్ కుటుంబం అయినటువంటి భార్య పిల్లలనూ ఓదార్చి కాచి కాపాడాలని ప్రభువును వేడుకొన్నారు.అనంతరం సంఘ కాపరి మాట్లాడుతూ (తూర్పుగోదావరి జిల్లా) హైదరాబాద్కు చెందిన ప్రముఖ పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు.తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం కొంతమూరు-దివాన్ చెరువు వెళ్లే ఫోర్త్ బ్రిడ్జి పెట్రోల్ బంక్ సమీపంలో రోడ్డు పక్కన విగత జీవిగా కనిపించారు.పక్కన ఆయన బుల్లెట్ వాహనం ఉంది. విజయవాడ నుంచి రాజమహేంద్రవరానికి తన బుల్లెట్పై వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఆయన శరీరంపై గాయాలు ఉన్నాయి. హెల్మెట్ ధరించినా ముఖంపై కూడా తీవ్రమైన గాయాలు ఉండడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రవీణ్ పలు టివి ఛానళ్లలో చర్చాగోష్టిలో వాదనలు గట్టిగా విన్పించడం ద్వారా పలువురికి టార్గెట్ అయ్యారని,తరచూ ఆయనకు బెదిరింపు ఫోన్ కాల్స్ కూడా వచ్చేవని క్రైస్తవ సంఘాల నాయకులు చెప్తున్నారు. ఈ నెల 26, 27, 28 తేదీల్లో చాగల్లులో జరగనున్న క్రైస్తవ సభలకు హాజరయ్యేందుకు ప్రవీణ్ ఇక్కడకు వస్తున్నట్లు తెలిసింది.రాజమహేంద్రవరంలోని దివాన్ చెరువులోగల ఆయన విశ్రాంతి తీసుకొనే ఫ్లాట్కు వెళ్తుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యారా? లేదా ఎవరైనా దాడి చేసి హత్య చేశారా? అనే అనుమానాలు వ్యక్తమ వుతున్నాయి.ఘటన స్థలాన్ని రాజానగరం పోలీసులు పరిశీలించి ప్రవీణ్ భౌతికకాయాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారన్నారు గురువారం సాయంత్రం సమాధి కార్యక్రమం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు సంఘ విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దకడబూరు మండలానికి విద్యుత్ శాఖ ఏఈ కార్యాలయాన్ని తరలించాలి

### విద్యుత్ సబ్ స్టేషన్‌కు చుట్టూ వాల్ కాంపౌండ్ ఏర్పాటు చేయాలి

### ట్రూ అప్ సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలి






**పెద్దకడబూరు మార్చి 28 (నవభూమి)** :పెద్దకడబూరు మండలానికి విద్యుత్ శాఖ ఏఈ కార్యాలయాన్ని తరలించాలని సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఎం నేతల తిక్కన్న,రైతులతో కలిసి విద్యుత్ సమస్యలపై నినాదాలు చేశారు.ప్రమాదాలను నివారించేందుకు సబ్ స్టేషన్ ప్రధాన గేటుకు మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు.ఏఈ కార్యాలయం ఎమ్మిగనూరులో ఉండడం సరికాదన్నారు.అలాగే ట్రూ అప్ సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలన్నారు.గ్రామ ప్రధాన వీధులలో విద్యుత్ ట్రూ అప్ ఛార్జీలపై ప్రచారం నిర్వహించారు.స్మార్ట్ మీటర్లు ఉపసంహరించుకోవాలని,సెకీ ఒప్పందం రద్దు చేయాలని,టైమ్ ఆఫ్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు దేవదాసు,శ్రీనివాసులు ఉప్పర ఈరన్న తదితరులు పాల్గొన్నారు

## ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన యోగా వెల్‌నెస్ సెంటర్లు ఎన్ని..!



**నెల్లూరు,మార్చి 28, (నవభూమి):** :జాతీయ ఆయుష్ మిషన్ కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎన్ని యోగా వెల్‌నెస్ కేంద్రాలు కేటాయించారో తెలియజేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు.లోక్ సభలో శుక్రవారం ఈ మేరకు ఈ అంశంపై ప్రశ్నించారు. 2014-15 నుంచి 2019-20 మధ్య రాష్ట్రానికి 50కి పైగా యోగా వెల్నెస్ సెంటర్లు ఆమోదించబడినది వాస్తవమేనా అని ఆరా తీశారు.అలాగే 2020-21 నుంచి 2024-25 మధ్య ఆమోదించబడిన యోగా వెల్నెస్ కేంద్రాల వివరాలు కోరారు.ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర ఆయుష్ శాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావ్ జాదవ్ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం అందించిన ప్రతిపాదనల ప్రకారం 2014-15 నుంచి 2019-20 మధ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేషనల్ ఆయుష్ మిషన్ కింద 13 యోగా వెల్నెస్ కేంద్రాలను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.అదే విధంగా 2020-21 నుంచి 2024-25 మధ్య 45 యూనిట్ల యోగా వెల్నెస్ సెంటర్లు ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించినట్లు వివరించారు.ఇక రాష్ట్ర ప్రభుత్వం నివేదించిన ప్రకారం ఫిబ్రవరి 2025 నాటికి 13 యోగా వెల్నెస్ కేంద్రాలు పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.




# శ్రీకాకుళం బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా శివప్రసాద్

**గుజరాతీపేట-నవభూమి** శ్రీకాకుళం బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తంగి శివ ప్రసాదరావు గెలుపొందారు. గురువారం ఉదయం నుంచి జిల్లా కోర్టు ఆవరణలో బార్ అసోసి యేషన్ ఎన్నికలు నిర్వహించారు. వైస్ ప్రెసిడెంట్‌గా ఇప్పిలి సీతారాజు, జనరల్ సెక్రటరీగా పిట్ట దామోదరరావు, లేడీ రిప్ర జెంటేటివ్‌గా వనజాక్షి గెలుపొందారు. ట్రెజరర్‌గా కొమర శంకరరా వు, జాయింట్ సెక్రటరీగా ఎం.భవానీ ప్రసాద్, స్పోర్ట్స్ సెక్రటరీగా త్రిపురాన వర ప్రసాద్, లైబ్రరీ సెక్రటరీగా కె.రమణమూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా సీనియర్ అడ్వకేట్స్ టి.రాధాకృష్ణ, ఎన్.విజయకుమార్ వ్యవహరించారు..

**సోంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా శైలేంద్ర:** సోం పేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా న్యాయ వాది జీవిస్ శైలేంద్ర ను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. కోర్టు ఆవరణలో గురువారం నిర్వహించిన ఎన్నికల్లో ఉపాధ్యక్షుడిగా సిలగాన భాస్క రరావు, కార్యదర్శిగా వజ్జ గోపి, సంయుక్త కార్య దర్శిగా దున్న జోగారావు, కోశాధికారిగా బొడ్డ ధర్మారావును ఎన్నుకున్నారు. వీరికి తోటి న్యా యవాదులు అభినందనలు తెలిపారు.

## ఈవీఎంల గోడౌన్ల వద్ద పటిష్ఠ భద్రత ఏర్పాటు చేసి నిరంతరం నిఘా ఉంచండి

**అధికారులు ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్**

**రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసిన కలెక్టర్**



**నెల్లూరు,మార్చి 28,(నవభూమి)::** ఈవీఎంల గోడౌన్ల వద్ద పటిష్ఠ భద్రత ఏర్పాటు చేసి నిరంతరం నిఘా ఉంచాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు.త్రైమాసిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం స్థానిక ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలోని ఈవీఎంల గోడౌన్లను రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గోడౌన్ల లోని ఈవీఎంలు, వివి ప్యాట్లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు.గోడౌన్ పరిసరాల్లో భద్రతాపరంగా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు పలు సూచనలు చేశారు.కలెక్టర్ వెంట ఆర్డిఓ అనూష,తాసిల్దార్ షఫీ మాలిక్,డీటీ అశోక్ వర్ధన్,టిడిపి,బిజెపి,కాంగ్రెస్,బిఎస్పీ,పార్టీల ప్రతినిధులు రసూల్,శ్రీనివాస్,బాల సుధాకర్, శ్రీరామ్,తదితరులు ఉన్నారు.

## నీట్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయండి

**అధికారులు ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్**



**నెల్లూరు,మార్చి 28,(నవభూమి)::** వైద్యవిద్య కోర్సులో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీసీ హాలులో నీట్ పరీక్షల నిర్వహణపై కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే నెల 4వ తేదీన నేషనల్ టెస్ట్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా నిర్వహించనున్న నీట్ పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. నిబంధనల మేరకు పరీక్షల నిర్వహణకు అనువైన పరీక్షా కేంద్రాలను ఎంపిక చేయాలన్నారు.జిల్లాలో సుమారు 4వేలకు పైగా విద్యార్థులు ఈ పరీక్షకు హాజరవుతారని,ప్రభుత్వ విద్యాసంస్థలను మాత్రమే పరీక్షా కేంద్రాలుగా ఎంపిక చేయాలన్నారు.నెల్లూరు సిటీకి దగ్గరగా భద్రత, రవాణాకు ఇబ్బందులు లేకుండా ఉండే కేంద్రాలను ఎంపిక చేయాలన్నారు.రెండురోజుల్లో పరీక్షా కేంద్రాల ఎంపికను పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు,డిఇవో బాలాజీరావు, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ కె శంకరయ్య, సీనియర్ ఉపాధ్యాయురాలు దొరసానమ్మ,స్పెషల్ బ్రాంచి సిఐ శ్రీనివాసరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## బచ్పన్ ప్లే స్కూల్లో ఘనంగా ఉగాది రంజాన్ పూర్వోత్సవాలు







**అనంతపురం మార్చి 28 నవభూమి :** బచ్చన్ ప్లే స్కూల్, రామ్ నగర్, అనంతపురంలో ఉగాది , రమజాన్ పూర్వోత్సవాలు ఘనంగా జరపబడ్డాయి. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉగాది పచ్చడి తయారీని చూపిస్తూ, ఆ ఆరు రుచుల (తీపి, చేదు, కారం, పులుపు, ఉప్పు, వగరు) దార్శనికతను వివరించారు.అదేవిధంగా, రమజాన్ మాసంలో ఉపవాసం, ప్రార్థన, దానధర్మాల ప్రాముఖ్యతపై వివరాలు అందించి, పిల్లల్లో ఆధ్యాత్మిక విలువలు, కృతజ్ఞత భావనసహానుభూతిని నడిపించారు.ఈ కార్యక్రమం ద్వారా చిన్నారుల్లో సాంస్కృతిక పరస్పర గౌరవం పెరిగి, వివిధ సంప్రదాయాలు, ఉత్సవాల పట్ల ఆసక్తి గౌరవం అభివృద్ధి చెందాయని ఆశిస్తున్నారు.

## అద్దంకి ఏఎంసి చైర్మన్‌గా వరగాని పద్మావతి నియామకం



**అద్దంకి, మార్చి 28 (నవభూమి)** అద్దంకి మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా కొరిశపాడు మండలం, పి. గుడిపాడు గ్రామానికి చెందిన వరగాని పద్మావతి నియమితులయ్యారు. ఈమె కొరిశపాడు మండలం టిడిపి ఎస్సి సెల్ అధ్యక్షులు మందా నాగేశ్వరరావు కుమార్తె. మండలంలో పార్టీ బలోపేతానికి మందా నాగేశ్వరరావు తన వంతు కృషి చేశాడు. కొరిశపాడు మండలంలో టిడిపి సీనియర్ నేతగా ఉంటున్న మందా సేవలను పార్టీ గుర్తించి, తన కుమార్తెకు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవికి ఎంపిక చేశారు. పద్మావతి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఎంపికైనందుకు గుడిపాడు లో పార్టీ శ్రేణులు, ప్రజలు, ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చైర్మన్ పదవికి తన కుమార్తె పేరును ప్రతిపాదించినందుకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు, మందా నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.

## గుండుగోలను గురజాడ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో

# ఘనంగా గ్రాడ్యుయేషన్స్‌డే

◆ ఆకట్టుకున్న చిన్నారుల భరతనాట్యం ◆ అత్యంత వైభవంగా పండుగ వాతావరణంలో జరిగిన గ్రాడ్యుయేషన్స్‌డే వేడుకలు











**దెందులూరు మార్చి 28 నవభూమి :** భీమడోలు దెందులూరు మండల పరిధిలో రోజురోజుకి విద్య వ్యవస్థలో గుండుగోలను తో పాటు పోతునూరు. రత్నాపురం. కోరుకొల్లు. భీమడోలు శివారు గ్రామాల వారందరూ పెరుగుతున్న టెక్నాలజీకి అనుగుణంగా క్రమశిక్షణతో ఉత్తమ విద్య విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అతి తక్కువ ధరకే గురజాడ విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో అందిస్తున్న గురజాల ఇంగ్లీష్ మీడియం స్కూల్లో విద్యార్థులు ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే ఘనంగా జరిగింది.గుండుగోలను గురజాడ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ అధినేత పాతూరి విద్యానంద బాబు ఆధ్వర్యంలో. గుండుగోలు గ్రామంలోని భోగరాజు వారి వీధి.పాత ఆంధ్ర బ్యాంకు బిల్డింగ్ భవనంలో నర్సరీ నుండి ఏడవ తరగతి వరకు ఎంతో క్రమశిక్షణతో మంచి నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులచే తరగతులను నిర్వహిస్తున్నామని చిన్నతనం నుండి అవగాహనతో కూడిన విద్యను మంచి వాతావరణంలో ఒత్తిడి లేని విద్యను అందిస్తూ డిజిటల్ క్లాస్ రూమ్ లో విద్యాబోధన అందిస్తు న్నామన్నారు. అత్యంత అనుభవం, అర్హత ,.అంకితభావం కలిగిన ఉపాధ్యాయులచే ప్రతి విద్యార్థి విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ పెట్టి ఉత్తమ విద్యను కాలమునకు అనుగుణంగా పెరుగుతున్న అత్యంత టెక్నాలజీకి అనుగుణంగా అందించడమే మా గురజాడ విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యొక్క ప్రత్యేకత అని అన్నారు. గత 23 సంవత్సరాలు నుండి విద్య పాఠశాలను నడిపిన అనుభవంతో అనేకమంది విద్యార్థులను మంచి పౌరులుగా ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దిన అనుభవంతో మన గుండుగోలు గ్రామంలోనే గురజాడ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ను నిర్వహిస్తున్నామని అందరూ వినియోగించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం నుండి గురజాల ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో గ్రాడ్యుయేషన్స్ డే వేడుకలు సందర్భంగా చిన్నారి విద్యార్థులు భరతనాట్యం పలు సాంస్కృతి కార్యక్రమాలు డాన్సులు నృత్యాలు నిర్వహించారు. చిన్నారులు తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంతో గురజాల ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## పివివికె ఇంజనీరింగ్ కళాశాలలో

# 2 రోజుల జాతీయస్థాయి సాంకేతిక సదస్సు




**అనంతపురం, మార్చి 28: నవభూమి :** స్థానిక పీవివికె ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ సీ యస్ ఈ కంప్యూటర్ సైన్స్ అండ్ డిజైన్ విభాగాల ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయస్థాయి సాంకేతిక సదస్సు "సంగ్యాన్-2కె 25" మార్చి 27,28 తేదీలలో ఘనంగా నిర్వహించారు.ఈ ప్రతిష్ఠాత్మక సదస్సుకు జెఎన్టియు అనంతపురం వర్సిటీ ప్రొఫెసర్ డా. ఏపీ . శివకుమార్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. ఆయన మాట్లాడుతూ, "ఇంజనీరింగ్ విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించు కోవడంతో పాటు పరిశోధనా దృష్టి కలిగి ఉండాలి. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల ఆవిష్కరణలకు ప్రేరణగా నిలుస్తాయి" అని సూచించారు.ఈ సింపోజియంలో రాయలసీమ ప్రాంతం మరియు ఇతర ఇంజనీరింగ్ కళాశాలల నుండి 200ం మంది విద్యార్థులు పాల్గొని తమ టెక్నికల్ నైపుణ్యాలను ప్రదర్శించారు. ముఖ్యంగా, పేపర్ ప్రెజెంటేషన్, పోస్టర్ ప్రెజెంటేషన్, టెక్నికల్ క్విజ్, ప్రాజెక్ట్ ఎక్స్పో, టెక్నికల్ డిబేట్ వంటి విభాగాల్లో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి బహుమతులు గెలుచుకున్నారు.ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్, బ్లాక్‌చైన్ టెక్నాలజీపై నిపుణుల చేత ప్రత్యేక సెమినార్లు నిర్వహించగా, విద్యార్థులు వాటిని ఆసక్తిగా అనుసరించారు. కళాశాల చైర్మన్ డా. పల్లె వెంకట కృష్ణ కిషోర్, ప్రిన్సిపాల్ బండి రమేష్ బాబు గారి అధ్యక్షతన, సీ ఎస్ ఈ విభాగాధిపతి డా.దిలీప్ వెంకట కుమార్, సీ ఎస్ డి విభాగాధిపతి అవనిజా, ధరణి కుమార్ సమన్వయ బాధ్యతలు నిర్వహించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కోఆర్డినేటర్లు టీ.బాబా, శ్రావణి సహా అధ్యాపక బృందం అందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, ఏవో డాక్టర్ మనోహర్ రెడ్డి,అధ్యాపకులు పాల్గొని , ఇలాంటి విద్యా కార్యక్రమాలు భవిష్యత్‌లో మరింత విస్తృతంగా నిర్వహించి, విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి అవకాశాలను కల్పించేందుకు పీ వీ కె కె ఇంజనీరింగ్ కళాశాల కట్టుబడి ఉందని నిర్వాహకులు తెలిపారు.

## జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసేలా

# మంచి వాతావరణం కల్పించాలి

◆ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఐఏఎస్



**అనంతపురం, మార్చి 28 : నవభూమి :** జిల్లాలో కొత్త పరిశ్రమల ఏర్పాటుకు కావలసినంత భూమి సిద్ధంగా ఉందని, ఇక్కడ పరిశ్రమల ఏర్పాటుకు వచ్చే పారిశ్రామికవేత్తలను అన్ని రకాలుగా ప్రోత్సహించి పరిశ్రమలు ఏర్పాటు చేసేలా మంచి వాతావరణం కలగజేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో 56వ జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిస్ట్రిక్ ఇండస్ట్రీస్ మరియు ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ) సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్ఠము చేసేలా పారిశ్రామికవేత్తలను ఆహ్వానించి వారికి సకాలంలో సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా అన్ని రకాల అనుమతులను అందజేసి పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పారిశ్రామికవేత్తలతో స్నేహపూర్వకంగా ఉండాలని, మంచి వాతావరణం కల్పించి పరిశ్రమలు జిల్లాలో మరిన్ని ఏర్పాటయ్యేలా అధికారులంతా చిత్తశుద్ధితో, వేగంగా పనిచేయాలన్నారు. జిల్లాలో రూ.30.21 కోట్లతో ఏర్పాటయ్యే నూతన పరిశ్రమ కి 21.52 ఎకరాల భూమి కేటాయించడమైనదని, శరవేగంగా అన్ని శాఖలు స్పందించి సకాలంలో భూమి కేటాయింపు చేసేందుకు బాగా కృషి చేసిన ఏపీఐఐసీ అధికారులను జిల్లా కలెక్టర్ అభినందించారు. సింగిల్ విండో పోర్టల్ లో పారిశ్రామికవేత్తలు దరఖాస్తు చేసుకున్న అనుమతులను నిర్ణీత సమయంలో ఆమోదించాలని అధికారులను ఆదేశించారు. పీఎంఈజీపీ పథకము ద్వారా రుణము మంజూరు అయిన యూనిట్లకు, రుణము మంజూరులో జాప్యము లేకుండా చేయాలన్నారు. అదేవిధంగా స్టాండప్ ఇండియా పథకం కింద లబ్ధిదారులకు రుణాలు తొందరగా మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఈ ఏడాది కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా రుణాల మంజూరు చేయాలని ఎల్డీఎంను ఆదేశించారు. ఆయా శాఖల పరిధిలో సాధారణ కార్యకలాపాలు, ప్రాజెక్టులు ఉంటాయని, వాటిని చేపట్టడంతోపాటు కొత్త ప్రాజెక్టులు తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని కూడా పూర్తి చేయాలన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కింద వచ్చిన దరఖాస్తులను గడువులోపే పరిష్కరించాలని, పెండింగ్ ఉంచరాదన్నారు. పీఎం విశ్వకర్మ పథకం కింద స్టేజ్ 1, 2 లో దరఖాస్తులు ఎలాంటి పెండింగ్ ఉండరాదన్నారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి శ్రీనివాస యాదవ్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, సేల్స్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణారెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, డిటిసి వీర్రాజు, ఏపీపీసీబీ ఈఈ మునిప్రసాద్, అహుడా ప్లానింగ్ ఆఫీసర్ ఇషాక్, సోషల్ వెల్ఫేర్ డిడి రాధిక, ఎల్డిఎం నర్సింగరావు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సోనీ, ఏపీఎస్ఎఫ్సి బిఎం మహేష్, డిపిఓ నాగరాజు నాయుడు, డ్రగ్స్ ఏడి రమేష్ రెడ్డి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, డిఎస్డిఓ ప్రతాప్ రెడ్డి, మార్కెటింగ్ ఏడి సత్యనారాయణ చౌదరి, డిఐఏ ప్రతినిధి రాజశేఖర్, ఫ్యాప్సి ప్రతినిధి రంగారెడ్డి, ఫ్యాప్సియ ప్రతినిధి నాగరాజు, డిక్కీ ప్రతినిధి చిన్న వెంకటేష్, ఆయా శాఖల అధికారులు, పలువురు మెంబర్లు పాల్గొన్నారు.

# అందుబాటులో లేని సూపర్ స్పెషాలిటీ వైద్యులు

**అరసవల్లి-నవభూమి :** ఎన్ని ప్రభుత్వాలు మారుతున్నా, ఎంతమంది అధికారులు వస్తున్నా శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి (రిమ్స్)లో సేవలు మాత్రం మెరుగుపడడం లేదు. సంవత్సరాలుగా అవే సమస్యలు, వైద్య సేవల్లో అదే తీరు అంటూ రోగులు ఆవేదన చెందుతున్నారు. అధికారులు, నాయకులు ఎవరూ చెప్పినా పరిస్థితుల్లో మార్పు రావడం లేదు. ప్రత్యేకించి రిమ్స్ ప్రసూతి విభాగంలో వసూళ్ల దందా నడుస్తోందని రోగులు వాపోతున్నారు. గర్భిణులను లేబర్ రూమ్‌కి తీసుకువెళ్లాలన్నా, గాయాలు శుభ్రం చేయాలన్నా, కింది అంతస్థు నుంచి పై అంతస్థుకి తీసుకువెళ్లడానికి కూడా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. మగబిడ్డ పుడితే రూ.1200, ఆడబిడ్డ అయితే రూ.1000 చొప్పున మ్యాటీ అసిస్టెంట్లు తీసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. డ్రెస్సింగ్ చేసేందుకు రూ.300 చెల్లించాల్సి వస్తుందని రోగులు చెబుతున్నారు. హెడ్ నర్సులు వార్డుల్లో ఉండకుండా, రూమ్‌లో కూర్చుని కాలక్షేపం చేస్తుండడంతో ఈ వసూళ్లు నిరాటంకంగా సాగిపోతున్నాయనే విమర్శలు ఉన్నాయి.

## నేడు దెందులూరులో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు




**దెందులూరు మార్చి 28 నవభూమి :** దెందులూరు మండలంలో శనివారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన నిర్వహించడంతోపాటు దెందులూరు ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిర్వహించడం జరుగుతుందని దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు). నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు మోత్కూరు నాని బాబు. క్లస్టర్ అధ్యక్షులు గారపాటి కొండయ్య చౌదరి. గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇప్పిలి వెంకటేశ్వర యాదవ్ తెలిపారు. మన దెందులూరు గ్రామంలో ఉదయం 8:30 గంటలకు పదో వార్డు ఎన్టీఆర్ సెంటర్లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవంలి సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ .తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణలి కార్యక్రమంలో పాల్గొటారని తెలిపారు.

## ఉద్యోగొన్నతి పొందిన ఎస్పికి ఘన సన్మానం



**యర్రగొండపాలెం, మార్చి 28 (నవభూమి)** ఒంగోలు ఏ.ఆర్ విభాగంలో అదనపు ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న ఎం.ఎస్.ఎస్ అశోక్ బాబు కు, రాష్ట్ర ప్రభుత్వం నాన్ క్యాడర్ ఎస్పీగా ఉద్యోగన్నతి కల్పిస్తూ ఉత్తర్వుల జారీ చేసింది.ఆ క్రమంలో మార్కాపురం ఎం.పీ.పీ ఎన్నికల సందర్భంగా.. బందోబస్తు విధులకు యర్రగొండపాలెం వచ్చిన ఎస్పీ శ్రీనివాసరావును, సూర్య శ్రీ దివ్య చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు సయ్యద్ సర్దార్, షహనాజ్ ఆదేశాల మేరకు.. వారి కుటుంబ సభ్యులు పుష్పగుచ్ఛం, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోకపల్లి. ఆవులయ్య, సర్పంచ్ కొబ్బరి. ఆదినారాయణ, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ నాగేశ్వరరావు, సయ్యద్ ఖాజా మొహిద్దిన్, సయ్యద్ నాసర్ అహమ్మద్, సయ్యద్ ఖాదిర్ భాష, పాత్రకేయులు అంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా.. ప్రతి శుక్రవారం సేవలు



**కర్లపాలెం, మార్చి 28 (నవభూమి) :** అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రెసిడెంట్ ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు. కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాతకర్లపాలెం 12 మంది నిరుపేద మహిళలకు ఎంవిరాజుపాలెంలో 12 కి నూతన దుస్తులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథిగా జనసేన పార్టీ బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త నామన శిమన్నారాయన పాల్గొని మహిళలకి చీరెలు అందజేశారు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగాఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు చిలకల సురేంద్ర ,జిడుగు రాజేష్ ,కొండపాటురు వీరాంజనేయులు,ఆశీర్వాదం, హుస్సేన్ బేగ్ ,హైదరాబాద్ సుభాని,షేక్ బహదూర్ బాష,షేక్ హబీబ్ ,షేక్ ఇబ్రహీం,షేక్ జిలాని,పఠాన్ కరిముల్లా ,మహబూబ్ ఖాన్,శ్రీనివాసరెడ్డి, ప్రభాస్ పాల్గొన్నారు.

## పోతన పూడి అగ్రహారం ఉప సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన మైచర్ల లక్ష్మీ

**మాడుగుల మార్చి 28 నవభూమి :** మాడుగుల : మండలం లోని పోతన పూడి అగ్రహారం గ్రామ ఉప సర్పంచ్ గా మైచర్ల లక్ష్మీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గ్రామంలో ఎనిమిది మంది వార్డు సభ్యులను సమావేశపరచగా ఒకటో వార్డు సభ్యురాలు మైచర్ల లక్ష్మి ని ఉప సర్పంచ్ గా ప్రతిపాదించారు.ఈ ఎన్నికలు గ్రామ కార్యదర్శి కిరణ్ కుమార్ ఆధ్వర్యం లో , ఎన్నికల అధికారి బుచ్చియ్యపేట ఈ ఓ పీ ఆర్డి యు రమా కుమారి గురువారం ఉదయం 11 గంటలకు మైచర్ల లక్ష్మీ నీ ఏకగ్రీవంగా ఎన్నికై నందున ఆమెను ఉప సర్పంచ్ గా ప్రకటించి , ఆమెకు ధృవ పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పోలీస్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళా పారిశ్రామికవేత్తలదే భవిష్యత్తు

**కుప్పం-నవభూమి** మహిళా పారిశ్రామికవేత్తలదే భవిష్యత్తు అని ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. కుప్పంలో అలీప్ ఆధ్వర్యంలో మహిళలకు ఆరు రోజులపాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని ఆమె గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తనకూ అలీపకూ ఎంతో అనుబంధముందన్న భువనేశ్వరి ఈ సంస్థ తన ముందే చిన్నమొక్కగా ఏర్పడి, మహావృక్షమైందని చెప్పారు. అలీప్ చైర్‌పర్సన్ రమాదేవి చాలాకాలంగా తెలుసని, మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయడంలో ఈ సంస్థకు ఎంతో అనుభవముందన్నారు. మహిళలు అనుకుంటే సాధించలేనిది లేదన్నదానికి తానే ఒక ఉదాహరణ అని చెప్పారు. 'గృహిణిగా వున్న నన్ను చంద్రబాబు హెరిటేజ్‌కు ఎండీని చేశారు. నేను ఎవరి దగ్గరా శిక్షణ పొందలేదు. నాకు నేనుగా నేర్చుకుని ముందుకు సాగుతున్నా' అని స్వయం అనుభవాన్ని వివరించారు. పట్టుదల పడితే, మగాళ్లకంటే ఎక్కువగా పనిచేసే శక్తి మహిళలకే ఉందన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలకోసం కుప్పంలో అలీప్ ఏర్పాటు కాబోతున్నదని, ఇందుకోసం చంద్రబాబు 20 ఎకరాల స్థలాన్ని ఇప్పటికే కడా ఆధ్వర్యంలో కేటాయించారని గుర్తు చేశారు. దీనిద్వారా మహిళలు ఎందరో శిక్షణ పొంది, ఔత్సాహిక




పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతారన్నారు. 'నాకు ఐఏఎస్ అధికారులతో మాట్లాడే అలవాటు లేదు. కానీ మీకోసం నేను కడా పీడీ వికాస్ మర్మత్‌గారితో తరచూ మాట్లాడుతున్నా. మా కుప్పం మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి ఆయన ఏమేం చేస్తున్నారో, చేయగలరో అడిగి తెలుసుకుంటున్నా' అని భువనేశ్వరి చెప్పారు.

## వెట్టిచాకిరి వ్యవస్థలోని కార్మికులను గుర్తించండి

### నెల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి అనూష





**నెల్లూరు,మార్చి 28, (నవభూమి):** :వెట్టిచాకిరి వ్యవస్థలోని కార్మికులను గుర్తించడంలో రెవెన్యూ అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని నెల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి అనూష సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లో తిక్కన ప్రాంగణంలో నెల్లూరు, ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు, రెవెన్యూ అధికారులకు వెట్టిచాకిరి నిర్మూలన చట్టంపై అవగాహన కోసం సాంఘిక సంక్షేమ శాఖ, ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ ప్రతినిధులు శ్యామ్, గంటా ప్రియాంక ఆధ్వర్యంలో వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో అనూష మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమలు ఎక్కువగా ఉన్నందున వెట్టిచాకిరి నిర్మూలన చట్టాలపై అవగాహన అవశ్యమన్నారు. కనీస వేతనం చెల్లించకపోవడమే కాకుండా శారీరక శ్రమను దోచుకోవడం, ఆర్థిక స్వేచ్ఛను హరించడం, బందీలుగా పనిచేయించడం వెట్టిచాకిరి కిందకు వస్తాయన్నారు. వెట్టిచాకిరి వ్యవస్థలోని కార్మికులను గుర్తించడంలో అధికారులు ముఖ్య పాత్ర పోషించాలన్నారు. వెట్టిచాకిరి బాధితులను గుర్తించడం తదుపరి తీసుకోవలసిన చర్యలు గురించి సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. వెట్టిచాకిరి కార్మికులను గుర్తించి వారికి పునరావాసం కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. చట్టప్రకారం సంబంధిత యాజమాన్యాలపై చర్యలుంటాయన్నారు. రెవిన్యూ, పోలీస్, లేబర్, విద్యా, వైద్య ఇతర శాఖల సమన్వయ కృషితోనే వెట్టిచాకరీ వ్యవస్థ నిర్మూలన సాధ్యపడు తుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, చైతన్యజ్యోతి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు శ్రీనివాసరావు, పలు వ్యాపారసంస్థలు, హోటళ్ల నిర్వాహకులు పాల్గొన్నారు.

## సర్పంచ్ యనమల , సుధాకర్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**కాశినాయన మార్చి 28 (నవభూమి ) :**తీవ్రమైన వేసవిలో దాహం తీర్చేందుకు పోరుమామిళ్ల మేజర్ పంచాయతీలోని గాంధీ బొమ్మ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశామని సర్పంచ్ యనమల సుధాకర్ తెలిపారు. పంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం , కార్యక్రమాన్ని ఎంపీడీవో రమణారెడ్డి ప్రారంభించార . ప్రస్తుతం వేసవిలో ఎండ తీవ్రత అధికంగా ఉండటం వలన అత్యవసరమైతేనే ప్రజలు బయటికి రావాలని ఆయన కోరారు. వడ దెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో రవిశంకర్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## పలు వార్డులు పర్యటించిన మున్సిపల్ కమిషనర్

### జి.రఘునాథ రెడ్డి



**బాపట్ల-నవభూమి :** బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డుల నందు ఈరోజు ఉదయం మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి పర్యటించారు. స్థానిక చీలు రోడ్డు వద్ద పారిశుధ్య పనులను స్వయంగా పర్యవేక్షించారు. వార్డుల నందు నిర్వహిస్తున్న పారిశుధ్యం గురించి సంబంధిత సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. పారిశుధ్యం విషయంలో అలసత్వం వహించకూడదన్నారు. డోర్ టు డోర్ కలెక్షన్ తప్పనిసరిగా చేయాలన్నారు. ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రామకృష్ణాపురం నందు నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రైనేజీ పూడికతీత పనులను స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం సూర్యలంక రోడ్డులోని అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. క్యాంటీన్ పరిసరాలను ఎప్పుడు శుభ్రంగా ఉంచాలని స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉంచాలని అన్నారు. వేసవి దృష్ట్యా తాగునీటి సరఫరా విషయంలో ఇబ్బందులు లేకుండా ఉన్న చూడాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. దిగువ ప్రాంతాలకు ట్యాంకర్ ల ద్వారా తప్పనిసరిగా నీటి సరఫరా చేయాలన్నారు.

## ఉగ్రవాదాన్ని అణచివేయ్యాలి




**మామిడికుదురు .మార్చి28. నవభూమి.:**అల్‌ఖుద్స్ డేలి సందర్భంగా నగరం గ్రామ పంజషా వద్ద. శుక్రవారం నగరం, మామిడికుదురు గ్రామ ముస్లింలు పాలస్తీనిలకు మద్దతుగా, ఇజ్రాయెల్ కు వ్యతిరేకం గా నినాదాలు చేసారు. ఉగ్రవాదాన్ని సమస్త మానవజాతి వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లోహైబతుల్ హుస్సేన్, మీర్ బాకర్ అలి, మెహెది హుస్సేన్, ఇలియాస్ హుస్సేన్, సయ్యద్ రూహి, జావెద్ మెహెది, ఆఫ్సర్ హుస్సేన్, గుల్షన్, మొహమ్మద్, ముబషీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఒక చరిత్ర, ఒక శక్తి

◆ పేద ప్రజల సేవ కోసమే తెలుగుదేశం పార్టీ పుట్టింది ◆ గ్రామ గ్రామాన టీడీపి జెండా ఎగరవేయాలి
◆ ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తున్న చంద్రబాబు ◆ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు





**పర్చూరు, మార్చి 28 (నవభూమి)** పేదలకు సేవ చేసేందుకే స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక చరిత్ర అని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలను శుక్రవారం పురస్కరించుకొని ఆయన ప్రసంగించారు. ఎన్టీఆర్ అంటే ఒక చరిత్ర, ఒక శక్తి అని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతో రాష్ట్రంలో నూతన అధ్యాయం మొదలైందన్నారు. మహానుభావుడు ఎన్టీఆర్ రాజకీయం అంటే అధికారం అనుభవించడం కాదని, ప్రజలకు సేవ చేయడం అంటూ దేశ రాజకీయాలలో సంక్షేమ పాలన నేర్పారని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, పొట్టి శ్రీరాములు, అంబేద్కర్, జ్యోతిబాపూలే వంటి మహాశయుల స్ఫూర్తిగా 1982లో తెలుగుదేశం పార్టీని నందమూరి తారక రామారావు ప్రకటించారని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు కేవలం ఓటర్లుగా మిగిలిపోకుండా రాజకీయాలను శాసించే స్థాయికి వెళ్లాలి అంటూ.. ఇటు పార్టీలోనూ, అటు పాలనలోనూ పదవులు ఇచ్చారని ఆయన వారసత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనసాగిస్తున్నారని ఎమ్మెల్యే ఏలూరి కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయాలను చంద్రబాబు కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ఆనాటి నుంచి నేటి వరకు తెలుగు ప్రజల ఖ్యాతి, అభ్యున్నతి లక్ష్యంగా తెలుగు ప్రజల సేవలో తెలుగుదేశం పార్టీ నిమగ్నమైందన్నారు. తెలుగుదేశం ఇక ముందు కూడా ఇదే అంకితభావంతో తెలుగు ప్రజల బంగారు భవిష్యత్తుకు కృషిచేస్తుందని ఎమ్మెల్యే ఏలూరి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ గ్రామాన తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణలు , అన్న నందమూరి తారక రామారావు విగ్రహాలకు పూలమాల వేసే నివాళులర్పించాలని ఎమ్మెల్యే ఏలూరి పిలుపునిచ్చారు.

# రాత్రి వేళల్లో గస్తీ ముమ్మరం చెయ్యాలి





**బాపట్ల - నవభూమి :** బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం వంటి అసాంఘిక కార్యకలాపాల పై ఉక్కు పాదం మోపాలని జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ అధికారులతో శుక్రవారం స్థానిక ఎస్పీ కార్యాలయంలోని సమావేశ హాలులో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. సిసిటిఎన్ఎస్ నివేదికను ఆధారం చేసుకొని కేసుల దర్యాప్తు, ఛార్జ్ షీట్ నమోదు, మిస్సింగ్ కేసుల దర్యాప్తు, చెడు నడత కలిగిన వ్యక్తుల కదలికల పై నిఘా, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, రాత్రి సమయాలలో గస్తీ విధులు, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై తీసుకోవలసిన చర్యలు, శక్తి యాప్ గురించి అవగాహన, పి.జి.ఆర్.ఎస్ అర్జీల విచారణ తదితర విషయాల పై జిల్లా పోలీస్ అధికారులతో ఎస్పీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలను, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడాన్ని పూర్తిస్థాయిలో కంట్రోల్ చేయాలన్నారు. హైవే ల దగ్గరలో ఉన్న వెంచర్లు, శిథిలావస్థలో, నిరుపయోగంగా ఉన్న భవనాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డ లుగా మారుతున్నాయన్నారు. అటువంటి ప్రదేశాల పై నిఘా ఉంచాలన్నారు. తరచూ ఆ ప్రదేశాలను సందర్శిస్తూ ఉండాలన్నారు. డ్రోన్ ల సహాయంతో నిర్మానుష్య ప్రదేశాలు, బహిరంగ ప్రదేశాలలో తనిఖీలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైతే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందో ఆ ప్రదేశాలను గుర్తించి అక్కడ రోడ్డు ప్రమాదాలు తరచూ జరగడానికి గల కారణాలను అధ్యయనం చేయాలన్నారు. అ ప్రదేశాలలో హెచ్చరిక బోర్డులు, బ్లింకింగ్ లైట్స్, జీబ్రా క్రాసింగ్ లైన్స్ ఏర్పాటు చేయడం, చెట్ల పొదలను తొలగించడం వంటి చర్యలతో పాటు ఆ ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. సీసీ కెమెరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన కూడళ్ళు, దేవాలయాలు, మసీదులు, చర్చిలు, వాణిజ్య దుకాణాలు ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఆదిలోనే నేరాలను నియంత్రించడానికి సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కేసులను చేదించడంలో సీసీ కెమెరాలు క్రియాశీలక పాత్ర పోషిస్తాయి అన్నారు. వాటిని ఉపయోగించి త్వరితగతిన అత్యంత సులువుగా కేసుల దర్యాప్తు నిర్వహించవచ్చునన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలను చట్ట పరిధిలో విచారించి నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలన్నారు. అర్జీలు మరలా మరలా పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. పోలీస్ స్టేషన్లకు, పోలీస్ కార్యాలయాలకు వచ్చే అర్జీ దారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారి సమస్యను కూలంకషంగా విని తగిన చర్యలు తీసుకుంటామని భరోసాను వారికి కల్పించాలన్నారు. అర్జీ దారుల పట్ల దురుసుగా ప్రవర్తించినా, దూషించిన ఉపేక్షించబమని హెచ్చరించారు. వేసవి కాలంలో దొంగతనాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉంటుందన్నారు. దీనికి ప్రధాన కారణం వేసవి సెలవుల్లో చాలామంది విహారయాత్రలకు బంధువుల ఇళ్లకు తీర్థయాత్రలకు వెళుతుంటారన్నారు. ఆ సమయాలలో వారి గృహాలలో దొంగతనాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. అంతేకాకుండా వేసవి తాపంతో చాలామంది ఆరుబయట నిద్రిస్తూ ఉంటారన్నారు. ఆ సమయంలో ఇంటికి తాళాలు వేయకుండా ఉండడంతో దొంగతనాలు జరిగే అవకాశం




ఉంటుందన్నారు. కనుక పోలీస్ అధికారులు వారి పరిధిలో గస్తీ విధులను ముమ్మరం చేయాలన్నారు. ఎవరైనా అనుమానితులు తారసపడితే వారిని విచారించి మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్ ద్వారా వారి వేలిముద్రలు స్కాన్ చేయాలన్నారు. అనుమానితులు ఎక్కడైనా నేరం చేసినట్లు దానిలో వస్తే వారిని అదుపులోకి తీసుకొని విచారించాలన్నారు. చెడు నడత కలిగిన వ్యక్తులు పాత నేరస్తుల పై నిఘా ఉంచాలన్నారు. వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. ఏదైనా నేరానికి పాల్పడే అవకాశం ఉన్నదని గ్రహిస్తే వెంటనే వారికి కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. పాత నేరస్తుల మరలా ఏదైనా నేరానికి పాల్పడితే సంబంధిత పోలీస్ అధికారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా అత్యంత నేర స్వభావం కలిగిన 20 మంది పాత నేరస్తులను గుర్తించడం జరిగిందన్నారు. వారిపై నిరంతర నిఘా ఉంచాలన్నారు. విచారణ దశలో ఉన్న కేసుల దర్యాప్తు వేగవంతంగా నిర్వహించాలన్నారు. కేసుల విచారణలో నైపుణ్యతతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలన్నారు. సమగ్ర దర్యాప్తు నిర్వహించి ముద్దాయిలను అరెస్టు చేయాలన్నారు. కేసులో భౌతిక సాక్షా దారాలను సేకరించి వాటిని నిపుణుల పరిశీలనకు పంపి వారు ఇచ్చే నివేదికను త్వరగా పొంది సంబంధిత కోర్టులో పూర్తి ఆధారాలతో చాట్ షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి కేసు యొక్క వివరాలను ఎప్పటికప్పుడు సీసీటీఎంఎస్ లో అప్లోడ్ చేయాలన్నారు. వచ్చే నెల నుండి సీసీటీఎన్ఎస్ నివేదిక ఆధారంగానే నేర సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. శక్తి యాప్ గురించి మహిళలకు విద్యార్థినులకు విస్తృత అవగాహన కల్పించవలసిన అవసరం ఉందన్నారు. శక్తి యాప్ ఏ విధంగా వినియోగించుకోవాలి, దానిలో నిక్షిప్తం చేయబడిన సమాచారం, యాప్ మహిళలకు ఏ విధంగా ఉపయోగపడుతుంది అను అంశాలను గురించి వారికి వివరించాలన్నారు. సబ్ డివిజన్ లలో ఉన్న శక్తి బృందాలు పాఠశాలలో, కళాశాలలో, వివిధ కార్యాలయాలు, రైల్వే స్టేషన్, బస్టాండ్ లను సందర్శించి యాప్ యొక్క ఆవశ్యకత గురించి మహిళలకు వివరించాలన్నారు. శక్తి యాప్ నుండి పోలీస్ స్టేషన్లకు ఏదైనా సందేశం లేదా కాల్ వస్తే వెంటనే స్పందించి పది నిమిషాల లోపు ఘటనా స్థలానికి చేరుకోవాలన్నారు. శక్తి యాప్, డయల్ 100, 112 కాల్స్ కు త్వరితగతిన స్పందించకుంటే శాఖపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టిపి. విఠలేశ్వర్, బాపట్ల డిఎస్పి రామాంజనేయులు, చీరాల డిఎస్పి మోయిన్, రేపల్లె డిఎస్పి శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్పి విజయ సారథి, ట్రైనీ డిఎస్పి రావూరి అభిషేక్, జిల్లా ఎస్ బి ఇన్స్పెక్టర్ నారాయణ, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ బాల మురళీకృష్ణ జిల్లాలోని ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ధ్వంసమైన పంటలు, వ్యవసాయ పరికరాలు

**యాదమరి-నవభూమి :** యాదమరి మండలంలోని దళవాయిపల్లె వద్ద బుధవారం రాత్రి 14 ఏనుగులతో కూడిన గుంపు బీభత్సం సృష్టించింది. గ్రామానికి చెందిన రైతులు, రవి, ప్రసాద్, అశోక్, బాబు, చిన్నదొరలకు చెందిన వరి, కొబ్బరి, మామిడి, అరటి పంటలను, గజేంద్ర, వాసులకు చెందిన వ్యవసాయ బోరు బావి పైపులు, నీటి సరఫరా వ్యవస్థను, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను ధ్వంసం చేశాయి. ఈ క్రమంలో గుంపు నుంచి విడిపోయిన ఒంటరి ఏనుగు దళవాయిపల్లె సమీపంలోని రైతు మణికి చెందిన పేయ దూడను తొక్కి చంపేసింది. అలాగే రాచూరు బీట్ పరిధిలో పెరగాండ్లపల్లె, యలమూరు, రాచూరు వద్ద నాలుగు ఏనుగులు సంచరిస్తూ పంటలను నాశనం చేస్తున్నాయి. సమాచారం అందుకున్న వెస్ట్ ఫారెస్ట్ రేంజ్ ఇన్‌చార్జి సంకేత్ గరుడ్, ఎఫ్ఎసవో మోహన్ మురళి, ఎఫ్‌బీవో ప్రతాప్, సిబ్బంది ఏనుగులు నాశనం చేసిన పంటలను, మృతిచెందిన దూడను పరిశీలించి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అటవీశాఖ ఆధ్వర్యంలో యాదమరి వెటర్నరి వైద్యురాలు డాక్టర్ సంధ్యారాణి సంఘటన స్థలంలోనే దూడకు పోస్టుమార్టం నిర్వహించారు. హడలిపోతున్న రైతులుఏనుగుల వరుస దాడుల నేపథ్యంలో అటవీ సమీప గ్రామాల రైతులు హడలిపోతున్నారు. కళ్లముందే పంటలు ధ్వంసమవుతున్నా కాపాడుకోలేక కన్నీరు పెడుతున్నారు. ప్రభుత్వం ఇచ్చే పరిహారాన్ని పెంచాలని కోరుతున్నారు.

## ఉదయగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రగతి పథంలో నడిపించండి

### ప్రజా పరిషత్ అధికారులతో సమీక్షసమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**వింజమూరు,మార్చి 28,(నవభూమి)::**ఉదయగిరి నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలను అభివృద్ధి సంక్షేమాన్ని ప్రగతి పథంలో నడిపించాలని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ప్రజా పరిషత్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వింజమూరులోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఉదయగిరి నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల ప్రజా పరిషత్ అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రీవెన్స్ డే లో వచ్చే సమస్యలను సత్వరమే పరిష్కరించాలని తెలియజేశారు. మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద పని దినాలను పెంచి ఉపాధి కల్పించాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద పనిచేసే ప్రతి పని ఉపయోగపడేలా ఉండాలన్నారు. రైతులను నాయకులను భాగస్వామ్యం చేసుకుంటూ పనులు చేయాలన్నారు. గత సంవత్సరంలో మండలాల వారీగా చేసిన పని వివరాలు బడ్జెట్ తదితర అంశాలను చర్చించారు. ప్రభుత్వానికి ప్రజలకు అధికారులు వారధిగా నిలిచి ప్రభుత్వానికి నాకు మంచి పేరు తేవాలని తెలిపారు. జఠిలమైన సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని జిల్లా అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరిద్దామని అధికారులకు ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎనిమిది మండలాల ఎంపీడీవోలు, ఈవో పి ఆర్ డి లు ఎనిమిది మండలాల టిడిపి మండల కన్వీనర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గొంటువారిపల్లె గ్రామంలోని ఆక్రమిత భూములను పరిశీలించిన మండల తహసీల్దార్ వెంకట సుబ్బయ్య

**కాశినాయన మార్చి 28 ( నవభూమి ) :**మండలంలోని గొంటువారిపల్లె గ్రామములో సుమారు 12 ఎకరాలు వంక పోరంబోకు ఆక్రమించుకొని చుట్టు ముళ్ళ కంచ వేసి అటు వెళ్ళే పట్టాదారు రైతులకు దారి ఇవ్వకుండా వాళ్ళ పైనే దౌర్జన్యాన్ని పాల్పడి , వంక పోరంబోకు ఆక్రమించుకొని విషయాన్ని బయటకు వెలుగులోకి తెచ్చిన స్థానిక పత్రిక వేలేకరు బాబు హుస్సేన్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి , సుమారు లక్ష వరకు వెలువ చేసే పండు మిర్చి పంటకు నీళ్లు వెళ్లకుండా పైపులను పగలకొట్టడంతో సదరు స్థానిక పత్రిక విలేకరు జిల్లా కలెక్టర్ చెరుకూరి , శ్రీధర్ కు మండలంలో జ్యోతి క్షేత్రం పరిశీలనకు వచ్చినపుడు . పిర్యాదు చేసారు. ఈ నేపథ్యంలో జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం వంక్క పోరంబోకు ఏంత మేరకు ఆక్రమించుకున్నారు అని పరిశీలించేందుకు మండల తహశీల్దార్ , విఆర్వో , నాయబ్ రసూల్ గ్రామ సర్వయర్ నవదీప్ పాల్గొన్నారు.

## గ్రామాలలో పారిశుద్ధ్యం మెరుగుకై ట్రాక్టర్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**వింజమూరు,మార్చి 28,(నవభూమి)::** స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా, స్వచ్ఛ భారత్ నిధుల నుండి చాకలి కొండ మరియు కాటేపల్లి పంచాయతీలకు మంజూరైన రెండు ట్రాక్టర్లను ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు మరియు కార్యదర్శులకు, ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి సమక్షంలో పంపిణీ చేశారు. ముందుగా ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్లను ఎమ్మెల్యే కాకర్ల సురేష్, ప్రవీణ దంపతులు టాక్టర్ పైకి ఎక్కి నడిపారు. అనంతరం కాకర్ల ప్రవీణ, సర్పంచ్ చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్యం మెరుగుకై సుమారు 12 లక్షల రూపాయల విలువ కలిగిన ట్రాక్టర్లను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. వీటిని వినియోగించుకొని గ్రామాలలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచి స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలని తెలిపారు. టాక్టర్ల ద్వారా సేకరించిన చెత్తను సంపద కేంద్రాలకు తరలించి సంపద సృష్టించాలని తెలిపారు. ఇంతకాలం వాహనం లేని ఈ రెండు పంచాయతీలకు వాహనాలు రావడం పట్ల గ్రామ సర్పంచులు నాయకులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మాడుగుల ఎంపీపీగా బాధ్యతలు చేపట్టిన రాజారాంకి ఘన సన్మానం



**మాడుగుల మార్చి 28 నవభూమి :**మాడుగుల : మండల పరిషత్ ప్రెసిడెంట్ (ఎంపీపీ) గా ఏకగ్రీవంగా ఎన్నికైన టీ.వీ. రాజారాంను వైసిపి శ్రేణులు ఘనంగా సత్కరించారు. మాజీ ఎంపీపీ రామ ధర్మజా తో పాటు వైస్ ఎంపీపీ కొత్తపల్లి శ్రీనివాసు , ఎంపిటీసీ లు శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ ఎడ్ల కళావతి , మాజీ ఉప సర్పంచ్ శ్రీనాధు శ్రీనివాసరావు , పార్టీ నాయకులు కె.చల్లం నాయుడు , శ్రీనాథు జగ్గారావు , బొమ్మిశెట్టి శ్రీనివాసు , పడాల అప్పల నాయుడు ,పుట్టా మురళీ , బసవ పరమేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

నవభూమి
www.navabhoomi.in
9 | హైదరాబాద్ శనివారం 29 । మార్చి 2025

# విలేకరులపై దాడులు అరికట్టాలి..వారి సంక్షేమంపై దృష్టి పెట్టాలి



**అమలాపురం మార్చి 28..( నవభూమి ప్రతినిధి.)**విలేకరలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని వారి సంక్షేమం పై ప్రభుత్వం దృష్టి పెట్టాలని రాష్ట్ర ఎ పి డబ్ల్యు జె ఎఫ్ ఉపాధ్యక్షులు వి నవీన్ రాజు అన్నారు. రాజోలు ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో శుక్రవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు. పాత్రికేయుల సంక్షేమానికి ప్రభుత్వం ఒక నిధి ఏర్పాటు చేసి వారి సంక్షేమం నకు తోడ్పడవలసివుందన్నారు. పాత్రికేయులంతా ఐక్యంగా వుండి చట్ట పరిధిలో పని చేస్తు హక్కులకోసం పోరాడితే తప్పక విజయం లభిస్తుందన్నారు. విలేకరుల సాధకబాధలు ప్రభుత్వానికి తెలిసినా వారి సంక్షేమం పట్ల ఏ మాత్రం శ్రద్ద వహించకపోవడం శోచనీయ మన్నారు. ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టి కి తీసుకువెళ్లి పరిష్కరించడంలో విలేకరులు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. వారికృషి ఫలితంగా ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. సీని యర్ పాత్రికేయులు కు పింఛన్లు మంజూరు చేయాలన్నారు. విలేకరులు ప్రమాదానికి గురైతే ఎ పి డబ్ల్యు జె ఎఫ్ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో పదివేలు రూపాయలు ఆ కుటుం బానికి అందించి ఆదుకుంటుంన్నా మన్నా రు. రాజోలు నియోజకవర్గం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడు గా పీతల రాజ శేఖర్ కార్యదర్శిగా గాలిదేవర వెంకటస్వామి కోశాధికారిగా చింతా మధుబాబు లతో పాటు మరికొందరిని వివిధ పదవులకు ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సీనియర్ పాత్రికేయులు రెడ్డి బాబు మట్టపర్తి శ్రీ నివాసరావు వై బంగారు రాజు పుణ్యమంతుల హరిబాబు పి రాజశేఖర్ కె శ్రీ నివాసరావు జె ధనంజయ బి శ్రీ ను తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న అర్జున్ రెడ్డి

## అర్జున్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన మైనారిటీ సోదరులు



**నెల్లూరు,మర్చి 28,(నవభూమి)::**రంజాన్ అంటే శాంతి సహనాలకు ప్రతీకగా అభివర్ణించారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కుమారులు అర్జున్ రెడ్డి. ఇఫ్తార్ విందులో పాల్గొనేందుకు బుచ్చి పట్టణంలోని పెద్ద మసీదుకు విచ్చేసిన అర్జున్ రెడ్డికి ముస్లిం సోదరులు ఘన స్వాగతం పలికారు.ముస్లిం సోదరులతో కలిసి ఆయన ఉపవవాస దీక్ష విరమణలో పాల్గొన్నారు. అనంతరం మసీదు ఇమాము మరియు మౌజన్లకు రంజాన్ తోఫా కిట్లు అందచేశారు. ఈ సందర్భంగా ముస్లిం మత గురువులు అర్జున్‌కి ఆశీర్వచనాలు అందచేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి మైనారిటి నాయకులు షబ్బీర్,మహబూబ్ బాషా, సందాని, కౌన్సిలర్ రహమాత్,ఫిరోజ్,బెజవాడ వంశీ కృష్ణా రెడ్డి,కోడూరు కమలాకర్ రెడ్డి,బత్తుల హరికృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ సిబ్బందికి ప్రశంసా పత్రాలు







**బాపట్ల-నవభూమి :**విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొత్తం 21 మంది పోలీస్ అధికారులు సిబ్బందిని శుక్రవారం జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలను అందజేసినారు. చిన్నగంజాం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసులో నిందితుడికి నేరం జరిగిన 9 నెలల లోపే జీవిత ఖైదు జైలు శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకున్న ఇంకొల్లు సీఐ రమణయ్య, చిన్నగంజాం ఎస్సై రమేష్, కోర్టు కానిస్టేబుల్ నాగేశ్వరరావు లను, బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మహిళ హత్య కేసులోని నిందితునికి యావజ్జీవ కరాగర శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకున్న బాపట్ల రూరల్ సీఐ శ్రీనివాసరావు, బాపట్ల రూరల్ కోర్ట్ హెడ్ కానిస్టేబుల్ శివయ్య లను లోక్ అదాలత్ లో రాజీమార్గంలో ఎక్కువ కేసులు పరిష్కరించిన కర్లపాలెం ఎస్సై రవీంద్ర, అద్దంకి సీఐ సుబ్బరాజు, చీరాల వన్ టౌన్ సిఐ శ్రీనివాసరావు లను, సైబర్ నేరాలను ఛేదించడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆర్ఐ శ్రీకాంత్, చీరాల టూ టౌన్ సిఐ నాగభూషణం, అమర్తలూరు ఎస్సై అమరవర్ధన్, సైబర్ సెల్ మహిళా కానిస్టేబుల్ కీర్తి, ఐటీ కోడ్ మహిళా కానిస్టేబుల్ తబిత, ఐటి కోర్ కానిస్టేబుల్ రామ్మోహన్ రావు లను, విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సోషల్ మీడియా సెల్ కానిస్టేబుల్ రాజకుమార్, డిసిఆర్బి కానిస్టేబుల్ సువర్ణరాజు, వెంకటేశ్వర్లు లను, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళల సాధికారత మరియు లింగ సమానత్వం చాటే విధంగా వివిధ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించిన ఉమెన్ పిఎస్ సిఐ శ్రీనివాసరావు, మహిళా కానిస్టేబుల్ వెన్నెల లను ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ సెల్ సీఐ శ్రీనివాసులు, ఎస్సై శ్రీనివాసరావు లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి స్వయంగా ప్రశంసా పత్రాలు అందజేసినారు.

# రంజాన్ సందర్భంగా ముస్లిం పేదలకు సరుకులు పంపిణీ చేసిన దోస్తీ ఫౌండేషన్ :

## 150 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చైర్మన్ మహబూబ్




**ఒంగోలు, మార్చి 28 (నవభూమి) :** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని పేద ముస్లింలకు దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో దాదాపు 150 మంది పేద ముస్లింలకు నిత్యావసర సరుకులతో పాటు బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ చాపల వంశీకృష్ణ ,డాక్టర్ జహంగీర్ చేతుల మీదుగా సరుకులు అందజేశారు.దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ మాట్లాడుతూ రంజాన్ పర్వదినం సందర్భంగా పేద ముస్లింలకు ఫౌండేషన్ ద్వారా పదేళ్లుగా నిత్యావసర సరుకులు అందజేయడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. దీనితోపాటు అనేక సందర్భాల్లో పేదలకు పేద విద్యార్థులకు తమ ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డాక్టర్ చాపల వంశీకృష్ణ మాట్లాడుతూ దోస్తీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది ముస్లింలకు నిత్యావసర సరుకులు అందజేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమకు తోచినంతలో సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. రంజాన్ పండగ పూట పస్తులు ఉండకుండా పేద ముస్లింలకు సేవా కార్యక్రమం అందజేయటం నిజంగా అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సినీ నటులు దన్నారపు మస్తాన్ రావు జానీ, షేక్ అబ్దుల్ రవూజ్, నత్తల శ్రీనివాసరావు, తిరుపతిరావు ,సగీనా ఎంఏ సలార్, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలం దృష్ట్యా ఇసుక నిల్వల పెంపుపై చర్యలు



**బాపట్ల-నవభూమి :** రాబోవు వర్షాకాలం దృష్ట్యా ఇసుక రీచ్ లలో ఇసుక నిల్వల పెంపుపై చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. వర్షాకాలంలో ఇసుక కొరత లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఇసుక రీచ్ లో ఉన్న ఇసుక నిలువులపై గనుల శాఖ అధికారులను ఆయన ఆరా తీశారు. గాజులంక-1, జువ్వలపాలెం బీచ్ నుండి ఇసుక తవ్వకాలకు ఇచ్చిన అనుమతులు ముగిసినందున వాటిని రెన్యువల్ చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. గాజులంక-1 బీచ్ లో 50% వరకు ఇసుక తవ్వకాలు చేయడమైనదని, జువ్వలపాలెంలో ఎటువంటి తవ్వకాలు జరగలేదని ఆయన అన్నారు. ప్రస్తుతం గాజులంక-2 బీచ్ లో 40 వేల టన్నులు ఇసుక నిలువలు మాత్రమే ఉన్నాయని ఆయన తెలిపారు. జూన్ 15 నుండి అక్టోబర్ మాసం వరకు వర్షాకాలం కారణంగా బీచ్ ల నుండి ఇసుక తవ్వకాలు నిలుపుదల చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వర్షాకాలంలో ఇసుక కొరత లేకుండా జిల్లాలో ఇసుక డిమాండ్ మేరకు ముందుగా మే నెలాఖరు నాటికి ఇసుక నిల్వ చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఓలేరు బీచ్ నుండి ఇసుక తవ్వకాలకు అన్ని అనుమతులు ఉన్నందున ఇసుక తవ్వకాలకు చర్యలు తీసుకోవాలని గనుల శాఖ అధికారిని ఆయన ఆదేశించారు. ఓలేరు బీచ్ లో 74 వేల టన్నుల ఇసుక అందుబాటులో ఉన్నదని ఆయన తెలిపారు. వాటి తవ్వకాలకు సంబంధించి ఏజెన్సీ ఎన్నికకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితులలో వర్షాకాలంలో ఇసుక కొరత లేకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇసుకను జిల్లా అవసరాలకు మాత్రమే వాడుకోవాలని, ఇతర జిల్లాలకు తరలించకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులు ఆదేశించారు. గాజులంక -1, జువ్వలపాలెం బీచ్ ల రెన్యువల్ కొరకు సంబంధిత అధికారులతో చర్చించి అనుమతులు పొందాలని అధికారులను ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, ఏడి మైన్స్ రాజేష్ బాబు, జిల్లా రవాణా అధికారి పరంధామ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, ఎస్సీ ఆర్డబ్ల్యూఎస్ అనంతరాజు, రేపల్లె ఆర్డీవో రాజ్యలక్ష్మి మరియు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యలంక బీచ్‌లో పర్యావరణాన్ని కాపాడుతూనే

# పర్యాటకానికి పెద్దపీట

- ◆ బ్లూఫ్లాగ్ బీచ్‌గా సూర్యలంక బీచ్‌ను రూపాంతరం చెందిస్తామన్న మంత్రి దుర్గేష్
- ◆ బాపట్ల జిల్లా అదవి గ్రామంలో వి రిసార్ట్స్‌లో వాటర్ పార్క్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్








**బాపట్ల-నవభూమి :** కేంద్ర ప్రభుత్వ స్వదేశీ దర్శన్ స్కీం 2.0 ద్వారా మంజూరైన రూ.97.52 కోట్ల నిధులతో సూర్యలంక బీచ్ లో అధునాతన సదుపాయాలు కల్పించి, మరింత సుందరంగా తీర్చిదిద్ది బ్లూఫ్లాగ్ బీచ్ గా రూపాంతరం చెందించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. శుక్రవారం బాపట్ల జిల్లా పర్యటనకు వెళ్లిన మంత్రి కందుల దుర్గేష్ అడవి గ్రామంలో వి వాటర్స్ వాటర్ పార్క్ ను ప్రారంభించారు. అంతకుముందు మంత్రి కందుల దుర్గేష్ కు స్థానిక శాసనసభ్యులు వేగేశ్న నరేంద్రవర్మ, ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో పర్యాటక రంగానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. ఇప్పటికే పీపీపీ విధానంలో పెట్టుబడులకు పలువురు ఇన్వెస్టర్లకు ఆహ్వానం పలికామన్నారు. అందులో భాగంగా నేడు వి రిసార్ట్స్ పేరుతో బాపట్లలో అధునాతనమైన రిసార్ట్స్ నిర్మించి, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా వాటర్ స్పోర్ట్స్ ప్రవేశపెట్టి, భద్రతా ప్రమాణాలకు పెద్దపీట వేసి పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటున్నందుకు అధినేత సందీప్ ను మంత్రి దుర్గేష్ అభినందించారు. చాలా మంది రిసార్ట్స్ ఏర్పాటుకే పరిమితం అవుతారు కానీ ఇలాంటి యాక్టివిటీస్ ప్రవేశపెట్టడం అరుదు అన్నారు. ఒక రోజు కుటుంబం అంతా సంతోషంగా గడిపేలా వసతులు కల్పించడం బాగుందన్నారు. పీపీపీ విధానంలో వి రిసార్ట్స్ ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. అద్భుతమైన ప్రకృతి రమణీయత కలిగిన బాపట్ల ప్రాంతంలో వి రిసార్ట్స్ ఏర్పాటు చేయడంతో మరింత శోభ చేకూరిందన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి వచ్చే పర్యాటకులు ఈ రిసార్ట్స్ ను వినియోగించుకోవాలని సూచించారు. బాపట్ల, చీరాల సమీపంలో ఏర్పాటు చేసిన వి- రిసార్ట్స్ పర్యాటకులకు ఆహ్లాదాన్ని, ఆనందాన్ని పంచుతుందని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. వాటర్ స్పోర్ట్స్ కార్యక్రమం ప్రారంభోత్సవంలో తనను భాగస్వామ్యం చేసినందుకు మంత్రి దుర్గేష్ సంతోషం వ్యక్తం చేశారు.త్వరలోనే చీరాల-బాపట్ల మధ్య ఉన్న ప్రాంతాన్ని టూరిజం సర్క్యూట్ గా చేసేందుకు సన్నాహాలు చేస్తామన్నారు.గడిచిన ఐదేళ్లలో పర్యాటక రంగం అడుగంటి పోయిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో రాష్ట్రంలో పర్యాటక రంగం అద్భుతమైన ప్రగతి సాధిస్తుందన్నారు. అందుకు నిదర్శనంగా కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ సూర్యలంక బీచ్ కు రూ.97 కోట్లు మంజూరు చేసిన విషయాన్ని మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు. ఈ నిధులతో సూర్యలంక బీచ్ లో పర్యావరణ విద్య, పరిశుభ్రత, టాయిలెట్స్, బట్టలు మార్చుకునే గదులు, వ్యర్థాల నిర్వహణకు విధానం తదితర అంశాలకు ప్రాధాన్యతనిస్తామన్నారు. పర్యావరణాన్ని కాపాడుతూనే పర్యాటకానికి పెద్దపీట వేస్తామన్నారు. తద్వారా చీరాల, బాపట్ల నియోజకవర్గంలో భారీ ఎత్తున ఉపాధి కల్పించనున్నామన్నారు. బాపట్ల, చీరాల ప్రాంతాలు పర్యాటక రంగానికి ఉపయోగపడే ప్రాంతాలని ఇటీవల జరిగిన అసెంబ్లీలో శాసనసభ్యులు నరేంద్ర వర్మ, కొండయ్యలు అడిగారని మంత్రి దుర్గేష్ అన్నారు. వాళ్లు అడిగిన 15 రోజుల్లోనే సూర్యలంక బీచ్ అభివృద్ధికి భారీ ఎత్తున నిధులు రావడం జరిగిందన్నారు. ఇందుకు కేంద్ర గ్రామీణాభివృద్ధి సహాయశాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఇతోధికంగా కృషి చేయడం జరిగిందన్నారు.అదే విధంగా తాను పలుమార్లు ఢిల్లీ వెళ్లిన సందర్భంలో బీచ్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయమని కోరడం ..ఇలా సమిష్టి కృషితో బాపట్ల సూర్యలంక బీచ్ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు కేంద్రం ముందుకు వచ్చిందన్నారు.రాష్ట్రంలో టూరిజం సర్క్యూట్ లకు పెద్దపీట వేస్తున్నామన్నారు. పర్యాటకులు ఏదైనా ఒక ప్రాంత పర్యటనకు వస్తే రెండు మూడు రోజులు గడిపేలా మౌలిక వసతులు కల్పించి, చుట్టూ ఉన్న ప్రాంతాలను సందర్శించేలా సర్క్యూట్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ క్రమంలో టెంపుల్ టూరిజంతో పాటు బీచ్, అగ్రి, మెడికల్, అడ్వెంచర్, స్పోర్ట్స్, వెల్ నెస్ తదితర విభిన్న టూరిజం ప్రక్రియలను ప్రవేశపెడుతున్నామన్నారు. తద్వారా రాష్ట్రానికి ఆదాయంతో పాటు పర్యాటకులకు ఆహ్లాదం కలుగుతుందన్నారు.

రాబోయే రోజుల్లో ఏ ఇజం ఉండదు టూరిజం మాత్రమే ఉంటున్న సీఎం ఆలోచనకు కార్యరూపం దాల్చుతామన్నారు.టూరిజం ద్వారా భారీగా ఉద్యోగాల కల్పన చేపడుతామన్నారు. 2014-19లో సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పర్యాటక రంగంలో అద్భుతమైన ప్రగతి సాధించామన్నారు. 2019-24 మధ్యలో పర్యాటక రంగం కుంటుపడిందన్నారు.నాటి పర్యాటక మంత్రి చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగత దూషణలకే ప్రాధాన్యమిచ్చారు తప్ప పర్యాటక రంగ ప్రగతిని పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం అనుక్షణం పర్యాటక రంగం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు సూచించనట్లు రాబోయే 4 ఏళ్ల కాలంలో రాష్ట్రంలో 50వేల గదులు ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.కార్యక్రమంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశ్న నరేంద్రవర్మ, చీరాల ఎమ్మెల్యే కొండయ్య, గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ రాజశేఖర్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు స్వాములు, బాపట్ల సమన్వయ కర్త శ్రీమన్నారాయణ, వి రిసార్ట్స్ అధినేత సందీప్, భాస్కర్, కుటుంబీకులు, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు

◆ ముస్లిం సోదరులకు రంజాన్ ముందస్తు శుభాకాంక్షలు ◆ ఎన్.ఆర్.ఐ విభాగ కో- ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి

**అనంతపురం మార్చి 28 నవభూమి :**పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ఎన్.ఆర్.ఐ. కో-ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటుచేశారు.బుక్కరాయసముద్రం మండలం రోటరీపురం దగ్గర ఉన్న ఎస్.ఆర్.ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో ఇఫ్తార్ విందుకు మాజీ ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్, వైస్సార్సీపీ మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్ల, వైఎస్ఆర్సిపి ముస్లిం సోదరులు హాజరయ్యారు.ముస్లిం సంప్రదాయ ప్రకారం టోపీ పవిత్ర కండువా ధరించుకొని ముస్లిం సోదరులతో కలిసి ఆలూరు సాంబశివారెడ్డి నమాజ్ చేశారు. అనంతరం వారికి ఇఫ్తార్ విందు అందజేశారు."ఈద్ ముబారక్" అంటూ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అందరి ప్రార్థనలు సఫలం కావాలని ఆకాంక్షించారు. అల్లా చల్లని ఆశీస్సులతో అందరూ బాగుండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ముస్లిం నాయకులు, కార్యకర్తలు, స్నేహితులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ రుణాలకు విశేష స్పందన

## దరఖాస్తు దారులకు ఇంటర్వ్యూలు




**మాడుగుల మార్చి 28 నవభూమి:**మాడుగుల : మండల కేంద్రం మాడుగుల స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలోప్రభుత్వం వివిధ కార్పొరేషన్ల ద్వారా ఉపాధి అందించేందుకు తలపెట్టిన సబ్సిడి రుణాలకు లబ్ధిదారుల నుంచి విశేష స్పందన లభించింది అని ఎంపిడిఓ కె.అప్పారావు అన్నారు. ఎంపిడిఓ కె.అప్పారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్వ్యూలకు 54 యూనిట్ల కు 401 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకొని ,ఇంటర్వ్యూలకు హాజరైనట్లు ఆయన తెలిపారు.వారికి వివిధ బ్యాంక్‌లు వారు ఇంటర్వ్యూ లు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెంకట రాజారాం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను వేగవంతం చెయ్యాలి

## జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



**బాపట్ల - నవభూమి :** రాష్ట్ర ముఖ్యమంత్రిశ్రీ నారాచంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి ఏప్రిల్ 1వ తేదీన ముఖ్యమంత్రి పర్యటించనున్న చిన్నగంజాం మండలం మండలం కొత్త గొల్లపాలెం గ్రామంలో జరుగుతున్న ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేపు సాయంత్రంలోగా ముఖ్యమంత్రి హెలిప్యాడ్ పనులను పూర్తి చేయాలని ఆర్%డ% బి ఇంజనీర్లకు చెప్పారు. ముఖ్య మంత్రిపాల్గొనే సభా వేదిక వద్ద బ్యారికెడ్ లను ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. ముఖ్య మంత్రి పాల్గొనే ప్రజావేదికను సిద్ధం చేయాలని ఆయన అధికారులకు చెప్పారు. ప్రజా వేదికను సౌకర్య వంతంగా తయారు చేయాలని ఆయన అన్నారు. ముఖ్య మంత్రి సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి సభకు వచ్చే ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్త కుండా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. ముఖ్య మంత్రి కోసం మరియు ప్రజా ప్రతినిధుల కోసం గ్రీన్ రూమ్ లను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ప్రజా వేదిక వద్ద 2వేల మంది కూర్చునే విధంగా సీటింగ్ ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. పేదల సేవలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులను ఆహ్వానించవలసిందిగా జిల్లారెవెన్యూ అధికారికి చెప్పారు. అధికారులకు అప్పగించిన బాధ్యతలను పూర్తిస్థాయిలో చేపట్టాలని ఆయన సూచించారు.

# వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ




**బాపట్ల-నవభూమి :** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేగేశన ఫౌండేషన్ చైర్మన్,బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు వేగేశన ఫౌండేషన్ ద్వారా శుక్రవారం బాపట్ల నియోజకవర్గంలో ఉన్న మసీదులలో ఉండే ఇమామ్‌లు, మౌజన్ లకు రంజాన్ తోఫా పంపిణీ చేసి అందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ.. రంజాన్ పండుగ యొక్క ముఖ్య ఉదేశ్యం లేనివారికి సహాయం చేయడం, శాంతి సౌభ్రాత్వం..అందుకే ఆ దేవుడు నాకు ఇచ్చినంతలో ఇలా ముస్లిం సోదరులకు అండగా నిలుస్తుంది అని అన్నారు.

మా వేగేశన ఫౌండేషన్ ద్వారా గత తొమ్మిదేళ్ళుగా రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు,ఇమామ్ లు, మౌజన్ లకు రంజాన్ తోఫాలు అందించడంతో పాటు,మసీదు ల అభివృద్ధి కి ఆర్థిక సహాయం చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు గారు, పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు ,పిట్టలవాని పాలెం మండల అద్యక్షులు అఫ్జల్ ,రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి ఫరీద్ మస్తాన్, యూనిట్ ఇన్ ఛార్జ్ ఖాన్ ,కాలేషా తెలుగుదేశం,జనసేన, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.